NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 242 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

# గణపయ్యకు ఘన వీడ్కోలు





వెళ్ళి రావయ్యా గణపయ్య...

---మండలంలో ఘనంగా నిమజ్జన వేడుకలు

నిమజ్జన ప్రదేశాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు --

నిరంతరం బందోబస్తు

పర్యవేక్షించిన పోలీసులు

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**
మండల వ్యాప్తంగా గణేష్ నిమజ్జన వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలు, ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రమైన ఏర్గట్లతో పాటు తాళ్లరాంపూర్, తడపాకల్, బట్టాపూర్, గుమిర్యాల్, దొంచంద, తోర్తి తదితర గ్రామాల్లో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించే సమయంలో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, డీజే పాటల నడుమ యువకులు,భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా నిమజ్జన ప్రదేశాలకు తరలించారు. గణనాథుడి శోభాయాత్రలు కన్నులపండువగా సాగాయి. నిమజ్జన కార్యక్రమాల కోసం ఆయా గ్రామాల్లోని నిమజ్జన ప్రదేశాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా నిర్వాహకులు, సంబంధిత అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేయగా, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సైతం నిమజ్జన కార్యక్రమాలను వీక్షించేందుకు తరలివచ్చారు. గ్రామాల్లోని ప్రధాన వీధులు, కూడళ్లు ప్రజలతో సందడిగా మారాయి. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశాల వద్ద పోలీసులు పర్యవేక్షించారు. ఎస్ ఐ రాజేశ్వర్ పరిస్థితిని పర్యవేక్షిస్తూ సిబ్బందికి - మిగతా 2లో

# ఖరీఫ్ 2026-27 సీజన్ కి సంబంధించి సమీక్ష

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**




వరిధాన్యం కొనుగోళ్లు సమీక్ష సమావేశం కలెక్టర్ ఆధ్వర్యం లో నిర్వహించబడింది. ఇట్టి సమావేశం లో వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సూచనలు సలహాలు అనగా కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం, త్వరితగతిన టాబ్ ఎంట్రీలు చేయడం సకాలంలో రైతుకు మద్దతు ధర చెల్లించడం ప్రభుత్వం గుర్తించిన బోనస్ కు అర్హత గల 7 సన్న వెరైటీ ల యొక్క సమాచారం బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్, 15048, కే ఎన్ ఎం 1638, హెచ్ఎంటి,కే ఎన్ ఎం 7715, జై శ్రీ రామ్, డబ్ల్యూ జి యల్ 44) వంటి సూచనలు కలెక్టర్ జిల్లాలోని సెంటరు ఇంచార్జి లకు ఇవ్వడం జరిగింది. ఇట్టి సమావేశం లో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), డి సి ఎస్ ఓ, డి ఎం సి ఎస్, ఎఫ్సీఐ మేనేజర్, డిసిఒ, పిడి డిఆర్డిఏ, డి ఎం ఓ, వ్యవసాయ అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.



# పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను వెలికితీస్తాయి

గణితంపై ఆసక్తిని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు

ఎస్ ఆర్ ఎఫ్ మ్యాథ్స్ ఒలింపియాడ్ విజేతలకు బహుమతుల ప్రదానం.

# ఇస్రోజీవాడిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ

ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. చాకలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీరనారి ఐలమ్మను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన వీరనారి. సాధారణ - మిగతా 2లో



## ఏర్గట్లలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 26:** మండల కేంద్రం ఏర్గట్లలో ఉపసర్పంచుల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్, బహుజన నాయకుడు అచ్చ సునీల్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో భూమి, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన ప్రముఖ మహిళా పోరాట యోధురాలని అన్నారు. ఆ కాలంలో భూస్వాములు, దొరలు, దేశ్‌ముఖ్‌ల ఆధిపత్యంతో బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కష్టపడి పండించిన పంటలను దోచుకోవడం, ధ్వంసం చేయడం వంటి చర్యలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా ఎదురు నిలిచి సామాన్య ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆమె చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్, బహుజన నాయకుడు అచ్చ సునీల్, గ్రామస్తులు మేహబూబ్, మల్లన్న యాదవ్, అమృత్, ప్రకాష్, దొర మోహన్, కంచరి రమేష్, కవి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి ఘనంగా



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 26** కోటగిరి మండల కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి వేడుకలను ఉమ్మడి మండలాల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ తల్లి విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. రజక సంఘం ఉమ్మడి మండలాల అధ్యక్షుడు పెంటయ్య, మాజీ గౌరవ అధ్యక్షుడు ప్యాట్ల బాలయ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కాశిరాం, సత్యనారాయణ, ఎర్రన్న, గజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఘనంగా



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 26** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గంగాధర్, సెక్రటరీ మంచిర్యాల కవిత, వార్డు సభ్యులు చంటి, కేతాడి నారాయణ, గంగమణి, ముత్తెన్న, బోండ్ల రవి కుమార్, గంగాధర్, గ్రామ సహకార సంఘం అధ్యక్షులు నల్ల వినయ్, బదనపల్లి ప్రశాంత్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## గణపయ్యకు ఘన వీడ్కోలు..

-మొదటిపేజీ తరువాయి

అవసరమైన సూచనలు చేశారు.
ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, గణేష్ విగ్రహాల ఊరేగింపులు సజావుగా సాగేలా పోలీసులు చర్యలు చేపట్టారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు సహకరించడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో నిమజ్జన వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి.

## రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 26** ముప్కాల్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సమాజం కోసం, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కొలిప్యాక హనుమాన్లు, సాగర్, గంగాధర్, చరణ్ రాజు, శ్రీనివాస్, నవీన్, విజయ్, మున్నా బాయ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళ్ళు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** సాయుధ పోరాట యోధురాలు, బీసీల నిప్పు కణిక, ధీశాలి, తెలంగాణ ధీర వనిత, కేవలం మహిళా లోకానికే కాకుండా యావత్ తెలంగాణకు స్ఫూర్తినిచ్చిన చాకలీ ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని హనుమాన్ జంక్షన్ వద్ద మహనీయుల పార్కులో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీలు తిరగబడితే దే-న్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శనమని, దున్నేవాడిదే భూమి అనే నినాదంకు జన్మనిచ్చిన తల్లి ఐలమ్మ అని, ఇప్పటికైనా బీసీలు మేలుకొని తమను తాము పరిపాలించుకోవాలని బిసి సంక్షేమ సంఘం పిలుపునిచ్చిందన్నారు. ఆ రోజు దేశ్మఖ్ లను, రజాకార్లకు పరిగెత్తించిన ఐలమ్మ తెగింపును వారసత్వంగా బీసీలు ఎంచుకుని ముందుకు సాగాలని బీసీ అన్నారు. ఒక్క వీరనారి కొన్ని వేల ఎకరాల భూమిని ప్రజలకు చెందే విధంగా చూడడం ఒక గొప్ప విషయం, తన నాలుగెకరాల భూమిని కాపాడుకోవడమే కాకుండా వేల మందికి భూమిని చెందే విధంగా చూసిన నాయకురాలు గొప్ప ధీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె చివరి శ్వాస వరకు కూడా బడుగు బలహీన వర్గాల కొరకు శ్రమించిందని, ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, ధర్మనం దేవేందర్, కొయ్యాడ శంకర్, కరిపె రవిందర్, అపర్ణ, కొట్టూర్ చంద్రకాంత్, సాయి బసవ, బాలయ్య, శ్రీనివాస్, గంగాధర్, సురేందర్, అనిల్ సత్యనారాయణ, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ లో మహాజనసభ.



**రెంజల్, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో శనివారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ మోహినూద్దిన్ మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సిబ్బందిఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. అనంతరం రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తొందరగానే ప్రారంభించాటానికి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సొసైటీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేన్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జెండా బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ



ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్, జీవి రామకృష్ణ, కార్పొరేటర్లు ఆదిత్య పాటిల్, ప్రవీణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో సర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుని నిమజ్జనం కోసం గ్రామస్తులు, పెరిక గణేష్ మండలి సభ్యులు మంగళవారం ఆటపాటలతో ఊరేగింపుగా గంగమ్మ తల్లి ఒడికి చేర్చారు ఈ సందర్భంగా సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ.. 11 రోజుల పాటు గ్రామంలో ఉత్సాహంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించి, నేడు గణనాథుని గంగమ్మ ఒడికి చేర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నారులు, యువకులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని గణనాథునికి వీడ్కోలు పలికారన్నారు. ఈసారి నల్లవెల్లి గ్రామంలో గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

## తొర్తి బీసీ కాలనీలో ఘనంగా పోషణ మాసోత్సవం




**ప్రజా జ్యోతి,ఏర్గట్ల:** మండలంలోని తొర్తి బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో భాగంగా 'ఈసీసీఈ డే' (పూర్వ విద్యా ఆరంభ దినం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించడం ద్వారా వారి మానసిక, శారీరక అభివృద్ధికి కలిగే ప్రయోజనాలను తల్లులకు అంగన్వాడీ సిబ్బంది వివరించారు. చిన్నారుల ఎదుగుదలలో పోషకాహారంతో పాటు ప్రారంభ దశలోనే విద్యాభ్యాసం ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల పోషకాహార వంటకాలను చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు వడ్డించారు. చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమేష్, ఉపసర్పంచ్ సుమన్ గౌడ్, కాలనీ వాసులు, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత చిన్నారికి నలంద పాఠశాల ఆర్థిక సాయం



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మోర్తాడ్‌కు చెందిన శ్రీనివాస్, లలిత దంపతుల కుమార్తె రియా (8) లుకేమియా (క్యాన్సర్) వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి చికిత్సకు ఆర్థిక సాయం అవసరమన్న విషయంపై ఇటీవల ప్రముఖ దిన పత్రిక లో 'చిరు ప్రాయం.. క్యాన్సర్‌తో పోరాటం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన నలంద పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు చిన్నారి చికిత్సకు తమ వంతు సహాయంగా రూ.5 వేల విరాళాన్ని అందించారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకట్ గౌడ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మాజీ శాసనసభ్యుడు ఈరవత్రి అనిల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఈరవత్రి అనిల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# శివపుత్ర గణేష్ మండలి లడ్డూ రూ.2,65,000



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నగరంలోని నాందేవ్ వాడలోని సీపీఎం కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన శివపుత్ర యూత్ గణేష్ మండలి లడ్డూ భారీ ధర పలికింది. గత పదకొండు రోజులుగా పూజలందుకున్న గణపయ్య లడ్డును శుక్రవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో రాహుల్ బాసిరి రూ.2,65,000 భారీ ధరతో లడ్డును దక్కించుకున్నారు. వినాయకుడి వద్ద పూజలందుకున్న లడ్డును దక్కించుకుంటే ఏడాది పొడవునా మంచి జరుగుతుందని అందుకే ఎక్కువ ధర అయినా లడ్డును దక్కించుకున్నట్లు రాహుల్ బాసిరి తెలిపారు. భారీ ధరతో లడ్డును దక్కించుకున్న రాహుల్ ను గణేష్ మండలి నిర్వాహకులు శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివపుత్ర యూత్ నిర్వాహకులు కందికంటి నరేంద్ర గౌడ్, డాక్టర్ వంశీ, నవీన్ గౌడ్, కిరణ్ గౌడ్,బింగి శుభం, రాజేష్ ఫ్రూటీ, రింకు, అమర్, బబిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిచ్‌పల్లి సహకార సంఘం మహాజన సభలో 7 కీలక తీర్మానాలు

రైతు సంక్షేమమే లక్ష్యం.. గోల్డ్ లోన్, యూరియా సమస్యలపై నిర్ణయాలు
రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: రామచంద్ర గౌడ్




**డిచ్‌పల్లి, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 26:** డిచ్‌పల్లి వ్యవసాయ సహకార సంఘం మహాజన సభలో రైతు సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి ఏడు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. శనివారం సొసైటీ కార్యాలయంలో పిఎసిఎస్ అధ్యక్షుడు రామచంద్ర గౌడ్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి 13 గ్రామాలకు చెందిన రైతులు, 13 మంది డైరెక్టర్లు హాజరై రైతుల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

**రైతుల కోసం కీలక తీర్మానాలు**

మహాజన సభలో గోల్డ్ లోన్ సౌకర్యం ఏర్పాటు, యూరియా కోసం అమలులో ఉన్న యాప్ విధానాన్ని రద్దు చేయాలని కోరడం, సొసైటీ కార్యాలయం వద్ద వైఫై సౌకర్యం కల్పించడం, పొలాలకు వెళ్లే రహదారులను గుర్తించడం, గోదాంల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యం కల్పించడం, ధాన్యం ఆరబెట్టుకునేందుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. అలాగే లక్ష రూపాయల లోపు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సభలో కోరారు.

**రూ.10.50 కోట్లకు పైగా లావాదేవీలు**

ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షుడు రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ డిచ్‌పల్లి విండో ద్వారా ఇప్పటివరకు రూ.10 కోట్ల 50 లక్షల 64 వేల లావాదేవీలు జరిగాయని తెలిపారు. సొసైటీ ప్రస్తుతం లాభాల బాటలో కొనసాగుతోందన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహకారంతో నూటికి 75 పైసల వడ్డీకే గోల్డ్ లోన్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియా కొరత సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఇబ్బందులు లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, ఉప సర్పంచ్ కొండ మురళి,డైరెక్టర్లు, మాజీ సర్పంచులు సుదర్శన్, రామాలయ చైర్మన్ ఏ.జీ. దాస్,సంఘ పాలకవర్గ సభ్యులు కుమ్మరి చిన్న గంగారం, బూస చిన్న గంగారం, సతీష్ రెడ్డి, గంగారెడ్డి ,ఎడ్ల సంసన్, బి సాయిలు, డి.రమేష్, రాజవ్వ, సాయమ్మ ,హరిచంద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి ఎంపిక



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక పాఠశాల విద్యార్థులు పాఠశాల ఈ నెల 27 నుండి 30 వరకు మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో గల డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా యూనివర్సిటీ స్పోర్ట్స్ క్యాంపస్‌లో నిర్వహించనున్న 39వ సబ్-జూనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ (అండర్ -15) బాలుర విభాగం పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి కె. అజయ్ ఎంపికైనాడని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ నెల మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంలో ఈ నెల 12 నుండి 14 వరకు జరిగిన రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి, జట్టు ద్వితీయ స్థానంలో నిలిచేందుకు కృషి చేసి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కె. అజయ్ పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికకు సహకరించిన తల్లిదండ్రులకు, వ్యాయమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. జాతీయ స్థాయి వేదికపై క్రీడాస్ఫూర్తితో రాణించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.

# బోధన్ బిజెపి వడ్డీ మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర ప్రారంభం..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 26..** బోధన్ పట్టణంలోని వీః= కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం బీజేపీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డీ మోహన్ రెడ్డి గారు మాట్లడుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు , రైతు సమస్యల మీద బోధన్ నుండి జగిత్యాల వరకూ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు, ఈ యాత్ర రేపు 27/09/2026 ఆదివారం రోజున బోధన్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభం కానుంది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అర్వింద్ గారు, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి గారు, ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ గారు , పైడి రాకేష్ రెడ్డి గారు , విచ్చేయనున్నారు , కావున బోధన్ నియోజకవర్గం లోని రైతులు, పార్టీ నాయకులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది, ఈ సమావేశంలో వివిధ మండలాల అధ్యక్షులు, కిసాన్ మోర్చా మండలాల అధ్యక్షులు ,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను వెలికితీస్థాయి

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులకు ఒలింపియాడ్ వంటి పోటీ పరీక్షలు ప్రతిభా సామర్థ్యలను వెలికితీస్థాయని విద్యార్థులు పాఠశాల స్థాయిలో విషయ నైపుణ్యాలను మెరుగుపరుచుకొవాలని సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు సూచించారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ ఆర్ ఎఫ్) రాష్ట్ర స్థాయి గణిత ఒలింపియాడ్ లో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులకు శనివారం సత్యశోధక్ పాఠశాలలో 6వ తరగతి విద్యార్థులు జి. యశస్వి, బి. భవ్యశ్రీ, యన్. లక్షణ, జి. సుచరిత, టి. రిశ్విక్, టి. భగత్, బి. కరుణాకర్, 5వ తరగతి విద్యార్థులు ఏ. ఆశ్రీత, ఏ. నిత్యశ్రీ, యన్. అనన్య, సి. హెచ్. అభిలాష, జి. చిన్మయి, డి. ఆధ్య, బి. మనోజ్, 4వ తరగతి విద్యార్థులు వై. ప్రజ్వల్,యన్. విష్ణు లకు ప్రత్యక జ్ఞాపికలని అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా విద్యాధికారి పి. రాములు మాట్లాడుతూ తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షల్లో పాల్గొనడం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు తమ ప్రతిభను వెలికితీయడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవునిపల్లిలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ

రైతులందరూ తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలి
డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించిన ఏఈఓ దేవేంద్ర



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఏఈఓ దేవేంద్ర తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు సంబంధించిన వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీ యాప్‌లో నమోదు చేసే ప్రక్రియను నిర్వహించారు. రైతుల భూములు, సాగు వివరాలు, ఇతర వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, సేవలు మరింత సులభంగా అందించడంతో పాటు, రైతుల భూములు మరియు సాగుకు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులో ఉండేలా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను చేపడుతున్నట్లు ఏఈఓ తెలిపారు. గ్రామంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఈఓ దేవేంద్ర మాట్లాడుతూ రైతులు తమ భూమికి సంబంధించిన వివరాలు, సాగు చేస్తున్న భూమి వివరాలను సక్రమంగా అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో రైతులకు అందే వివిధ ప్రభుత్వ సేవలు, వ్యవసాయ పథకాల అమలులో ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదైన వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన**

అనంతరం దేవునిపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏఈఓ దేవేంద్ర పరిశీలించారు. సర్వేయర్లు సర్వే నంబర్ల వారీగా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేస్తున్న తీరును ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఏయే పంటలు సాగు చేస్తున్నారు, ఏ సర్వే నంబరులో ఏ పంట సాగవుతోంది అనే వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ దేవేంద్ర మాట్లాడుతూ రైతులందరూ డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలని సూచించారు. సర్వేయర్లు గ్రామంలో పంటల వివరాలను నమోదు చేసే సమయంలో రైతులు అందుబాటులో ఉండి తమ పొలాల సర్వే నంబర్లు, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల వివరాలను సక్రమంగా తెలియజేయాలని కోరారు. పంటల సాగు వివరాలు తప్పుగా నమోదు కాకుండా రైతులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో సాగు పరిస్థితులు, పంటల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, వ్యవసాయ శాఖకు ఈ సమాచారం ఎంతో కీలకమని ఏఈఓ తెలిపారు. రైతులు తమ భూమికి సంబంధించిన సరైన సమాచారాన్ని సర్వేయర్లకు అందించి సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళ్ళర్పించిన టీపీసీసీ చీఫ్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నగరంలోని వినాయక్ నగర్ లోని హనుమాన్ జంక్షన్‌లో గల చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని, ఆమె ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నగేష్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, రామ్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన పీఆర్ టీయూ నూతన కార్యవర్గం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ఇటీవల నూతనంగా ఎన్నికైన పీఆర్ టీయూ జిల్లా నూతన కార్యవర్గం టీపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో పిఆర్టీయూ నూతన జిల్లా అధ్యక్షులు అంబెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్ లు మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.. అనంతరం వారు మహేష్ కుమార్ గౌడ్ తో పలు సమస్యలను విన్నవించారు. రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యను అమలుపరిచేందుకు గత సంవత్సరం 105 పాఠశాలకు అనుమతినిచ్చిందని, అలాగే ఈ సంవత్సరం జిల్లాలోని 112 పాఠశాలల కు అనుమతినిచ్చిందనీ ఆ పాఠశాలలకు కావలసిన ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను నియమించకపోవడం వలన ఆ పాఠశాలలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఆయాలను ఇన్స్ట్రక్టర్లను త్వరగా నియమించవలసిందిగా కోరారు.అదేవిధంగా గత సంవత్సరం నియమించబడిన ఇన్స్ట్రక్టర్లకు, ఆయాలకు వేతనాలు అందకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటిని కూడా పరిష్కరించాల్సిందిగా కోరారు. గత సంవత్సరం 10 పాఠశాలల్లోని స్కావెంజర్లకు సుమారు నాలుగు నెలల శాలరీస్ ఇవ్వకపోవడం వలన వారందరూ కూడా ఆందోళన చెందుతున్నారని శాలరీస్ ని త్వరగా జమ చేయాలని కోరారు.అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్ సీ, సీపీఎస్ రద్దు డీఏల గురించి ముఖ్యమంత్రితో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు పెంట జలంధర్, వెంకటేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ పటేల్, కృష్ణారెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి కిషన్, నిజామాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఆర్మూర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, పిఆర్ టియు మండల బాధ్యులు దయాకర్, కిషోర్, సుంకరి నరేష్,విశ్రాంత ఉపాధ్యాయులు రాజేందర్ పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా ఎడ్ల బాలకృష్ణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షునిగా ఎడ్ల బాలకృష్ణ నియమితులయ్యారు. నగరంలోని శివాజినగర్ కు చెందిన ఎడ్ల బాలకృష్ణ మొన్నటి వరకు నిజామాబాద్ అర్బన్ ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా పని చేశారు. గతంలో నిజామాబాద్ బీజేపీ పట్టణ కార్యదర్శిగా రెండుసార్లు పని చేశారు. నిజామాబాద్ నగరంలోని ఖిల్లా మండలం కార్యదర్శిగానూ పని చేశారు. తనను ఉపాధ్యక్షునిగా నియామకానికి కృషి చేసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోతుల పురుషోత్తంకు ధన్యవాదాలు తెలిపారు.

**బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గం నియామకం**

నిజామాబాద్ జిల్లా దళిత మోర్చా కార్యవర్గాన్ని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ కులాచారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధికి చెందిన ఎస్సీ మోర్చా నాయకులకు జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పోగుల సాయికృష్ణ, మురళికృష్ణ, బొల్లం అరుణ్, దాయ ప్రవీణ్, ఎడ్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా గుంజాల నాగభూషణ్, పులి యుగంధర్, కార్యదర్శులుగా బుడ్డ సృజన్, గొల్లపల్లి శ్రీనివాస్, అఖిలేష్ కుమార్, రాహుల్, గజ్జల శంకర్ ను నియమించారు. కోశాధికారిగా పవార్ సాయినాథ్, కార్యవర్గ సభ్యులుగా సిరికెల సతీష్, బి.సంతోష్, పల్లె మధుకర్, మల్లెపూల రాజు, సందిటి సాయిలు, అంగరి రాజలింగం, గైని శ్రీనివాస్, బాబురావు, అవినాష్, మిర్యాల శంకర్, బేగరి వినోద్, మహేంధర్ లను నియమించారు. సంబంధిత నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని జిల్లా అధ్యక్షులు పురుషోత్తం తెలిపారు.

# ఇస్రోజీవాడిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబంలో జన్మించిన ఆమె తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూనే అన్యాయాన్ని ఎదిరించారు. అప్పటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో అణగారిన వర్గాలపై జరుగుతున్న దోపిడీ, వివక్ష, వెట్టిచాకిరీ వంటి సమస్యలకు వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా నిలబడ్డారు. తన హక్కుల కోసం పోరాడుతూ భూస్వామ్య పెత్తనాన్ని ప్రశ్నించిన ఆమె పోరాటం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిలిచింది. ఐలమ్మ పోరాటం ఒక వ్యక్తి హక్కు కోసం మాత్రమే కాకుండా అణగారిన ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం సాగిన పోరాటానికి ప్రతీకగా నిలిచిందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. అన్యాయం జరిగినప్పుడు భయపడకుండా ప్రశ్నించాలనే ధైర్యాన్ని ఆమె జీవితం మనకు నేర్పుతుందని తెలిపారు.

**మహిళలకు స్ఫూర్తిదాయకం**

చాకలి ఐలమ్మ జీవితం నేటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే సామాజిక అన్యాయాలను ఎదుర్కొని పోరాటంలో ముందుండటం ఆమె ప్రత్యేకత అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత, మహిళలు ఐలమ్మ చరిత్రను తెలుసుకుని ఆమె పోరాట స్ఫూర్తిని తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.

**ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి**

సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. కుల, వర్గ, ఆర్థిక వివక్షలకు తావులేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.
ఐలమ్మ జయంతి వేడుకలను కేవలం ఉత్సవంగా నిర్వహించడం కాకుండా ఆమె ఆశయాలను గుర్తుచేసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని తెలిపారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం పెంపొందించుకోవాలని కోరారు.

ఘనంగా జెండా ఆవిష్కరణ

ఇస్రోజీవాడి గ్రామంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో చాకలి సంఘ సభ్యులు లక్ష్మణ్, రాజయ్య, నర్సింలు, కాశయ్య, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, మాజీ సర్పంచ్ కొత్త మమత రాజు, బుల్లె బాలమల్లు, పర్స మైపాల్, దుబ్బాక సంతోష్, మల్లీ గంగయ్య, డిష్ ప్రవీణ్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ నినాదాలు చేశారు. గ్రామంలోని చాకలి సంఘ సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చరిత్రను భావితరాలకు అందించాలి

వీరనారి చాకలి ఐలమ్మ వంటి మహనీయుల చరిత్రను పాఠ్యాంశాలతో పాటు సామాజిక కార్యక్రమాల ద్వారా భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన ధైర్యం, పట్టుదల, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడే తత్వం నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.
ఇస్రోజీవాడిలో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరూ ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# చిన్నారులకు ఉచిత ఆరోగ్య, కంటి, రక్త పరీక్షలు

**రోటరీ క్లబ్, డబ్ల్యు ఓ ఆర్ డి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**

**చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలను గుర్తిస్తే సకాలంలో చికిత్స**

**పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి**







**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి, డబ్ల్యూ ఓ ఆర్ డి ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు ప్రారంభ దశలోనే ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి చిన్నారులు, వారి తల్లిదండ్రులు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది చిన్నారులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఆరోగ్య పరమైన సూచనలు, సలహాలు అందించారు. పిల్లల్లో కనిపించే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచేందుకు వైద్యులు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. పిల్లల వయసుకు అనుగుణంగా పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. పిల్లలు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నా, బలహీనత, కంటి సంబంధిత సమస్యలు లేదా ఇతర ఆరోగ్య ఇబ్బందులు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించాలి**

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వీరేశం, టీబీ అధికారి డాక్టర్ ప్రవీణ్ హాజరై చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లల్లో తలెత్తే అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించడం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే సంబంధిత వైద్యుల సూచనల మేరకు తగిన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పిల్లల శారీరక ఆరోగ్యంతో పాటు వారి కంటి ఆరోగ్యాన్ని కూడా తల్లిదండ్రులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. పిల్లలు చదువుకునే సమయంలో కంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా, దూరంలోని వస్తువులను చూడటంలో ఇబ్బంది పడుతున్నారా అనే విషయాలను తల్లిదండ్రులు గమనించాలన్నారు. అవసరమైనప్పుడు కంటి వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించాలని సూచించారు.

**పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన అవసరం**

పిల్లల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో కీలకమని వైద్యులు పేర్కొన్నారు. పిల్లలకు పౌష్టిక విలువలున్న ఆహారం అందించడంతో పాటు శుభ్రమైన నీటిని తాగేలా చూడాలని తెలిపారు. భోజనం ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లను చిన్ననాటి నుంచే పిల్లలకు నేర్పించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు స్వయంగా మందులు ఇవ్వకుండా వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంచడం ద్వారా చిన్నారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**సేవా కార్యక్రమాలు అభినందనీయం**

సామాజిక సేవలో భాగంగా చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి, డబ్ల్యు ఓ ఆర్ డి. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల ఆరోగ్య పరీక్షలతో పాటు తల్లిదండ్రులకు ఆరోగ్య పరమైన అవగాహన కల్పించడం జరిగింది. వైద్యుల సూచనలను పాటిస్తూ పిల్లల ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఓ ఆర్ డి ఆర్గనైజేషన్‌కు చెందిన రాణి, రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షుడు సబ్బాని కృష్ణ హరి, కార్యదర్శి సోమిశెట్టి సంతోష్ కుమార్, ట్రెజరర్ బైరయ్య, రోటేరియన్లు శంకర్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులు, నిర్వాహకులు, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చాకలి ఐలమ్మ నూతన విగ్రహాఆవిష్కరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** పోసానిపేట్ గ్రామంలో చాకలి ఐలమ్మ నూతన విగ్రహావిష్కరణ తో పాటు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూతన విగ్రహం ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం పాల్గొన్నారు స్కూల్ ఎంఈఓ శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ప్రశాంత్ కుమార్,మాజీ సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ రైతుబంధు అధ్యక్షులు సిహెచ్ తిరుపతి, వార్డ్ మెంబర్స్ సత్యమ్మ, సాయిలు, బండి పోచయ్య, స్వరూప, గంటల రాజమణి, టంకరి రాజేందర్, ధార రాకేష్, ఎరుకలి గంగాధర్, రజక సంఘ ప్రతినిధులు సదర్ అధ్యక్షులు చాకలి నరేందర్, సిహెచ్ తిరుపతి, చాకలి నర్సింలు సాయిలు ఇస్త్రీ సాయిలు బాలాశయ్య లచ్చయ్య గ్రామ పెద్దలు విడిసి అధ్యక్షులు కూతురు గంగాధర్ మరియు టాంకర్ రవి మేర రవీందర్ ఎన్ రాజిరెడ్డి రజక కుల పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్బిడి రమేష్ మాట్లాడుతూ.. దొరల పెత్తనాన్ని ఎదిరించి, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ సబ్బిడి మొగులవ్వ, సబ్బిడి రమేష్, జంగిలి హన్మండ్లు, చాకలి మహేందర్, రాములు, చింటూ, బాబయ్య, రాజయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాంధారిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని గాంధారి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనియాడారు. మహిళా లోకానికి చాకలి ఐలమ్మ అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శం

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఘన నివాళులు కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె 131వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, నిబద్ధత, పోరాట పటిమ నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం ప్రజాస్వామ్య విలువలను, సమానత్వ భావనను మరింత బలోపేతం చేసేలా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించడమే చాకలి ఐలమ్మ ఆశయాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ సేవలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడంతో పాటు, ఆమె ఆశయాల సాధన దిశగా సమాజం ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై.గిరి, తహసీల్దార్ హిమబిందు, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఉప్పు ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నాగరాజు, శివరాములు, కొత్తపల్లి మల్లయ్య, మహేశ్, రాజయ్య, శ్రీకాంత్, గణేష్, విఠల్, వినోద్, నాగభూషణం, పి ఎన్ జి ఓ ఎస్' అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, నరేష్, పవన్, స్వామి, సునీత, విజయశాంతి, శాంతయ్య, కృష్ణప్రసాద్, శ్రీకర్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...! తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలతో పోరాడిన వీరవనిత అని అన్నారు. భూస్వామ్య,దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిళ్ళ అంజయ్య, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, గడ్డమీది మహేష్, డిసిసి జనరల్ సెక్రెటరీ, నిమ్మ విజయకుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సబ్బాని కృష్ణ హరి, పంపరి లక్ష్మణ్, మెహర్ బాబాగౌడ్, మాజీ కౌన్సిలర్, చాట్ల వంశీ, సేవాలాల్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్, బండారి శ్రీకాంత్, నిరంజన్, ఆబిద్,పండు శ్రీకాంత్, శశి రాహుల్, ఉన్నారు.

# యువ ప్రతిభకు అరుదైన విజయంకు ప్రోత్సాహం

**6,027 మీటర్ల ఎత్తైన మౌంట్ తరంగ్--2**

**శిఖరాన్ని అధిరోహించిన విస్లావత్ బన్నీ**



**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)** కామారెడ్డి యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని యువ పర్వతారోహకుడు, కామారెడ్డి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థి విస్లావత్ బన్నీ నిరూపించారు. బిబిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యా ప్రదాత, సమాజ సేవకులు అయినటువంటి తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ప్రోత్సాహం, సహకారంతో ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందంలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని మియార్ లోయలో 6,027 మీటర్ల ఎత్తైన మౌంట్ తరంగ్--2 శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి అరుదైన ఘనత సాధించారు. ఇప్పటికే పలు పర్వత శిఖరాలను అధిరోహించిన విస్లావత్ బన్నీ, ఈ ప్రతిష్టాత్మక యాత్రలోనూ తన సాహస ప్రతిభను చాటుకున్నారు. క్లిష్టమైన పర్వతారోహణను విజయవంతంగా పూర్తి చేసి యువతలో స్ఫూర్తిని నింపారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి లక్ష్యాలను సాధించే క్రమంలో అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించాలనే ఉద్దేశంతో సుభాష్ రెడ్డి ఈ యాత్రకు అండగా నిలిచారు. అందించిన ప్రోత్సాహం, సహకారానికి విస్లావత్ బన్నీ సాధించిన ఈ విజయం చక్కటి నిదర్శనంగా నిలిచింది. విస్లావత్ బన్నీ, ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందానికి అభినందనలు మౌంట్ తరంగ్--2 శిఖరాన్ని అధిరోహించి ఘనత సాధించిన విస్లావత్ బన్నీకి, ట్రాన్సెండ్ అడ్వెంచర్స్ బృందానికి పలువురు అభినందనలు తెలిపారు. యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలుస్తున్న తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డికి అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫరీద్‌పేటలో నిధుల వినియోగంపై కలెక్టర్ సీరియస్

**సర్పంచ్, ఉప సర్పంచ్‌ల చెక్ డ్రాయింగ్ అధికారాలపై ఆంక్షలు**
**వార్డు సభ్యుల ఫిర్యాదుపై విచారణ..**
**వివరణలు సంతృప్తికరంగా లేవని అధికారుల నిర్ణయం**
**బిల్లులు, వోచర్ల పరిశీలన తర్వాతే చెక్కులు జారీ చేయాలని ఆదేశం**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలం ఫరీద్‌పేట గ్రామపంచాయతీలో నిధుల వినియోగం, పరిపాలనా వ్యవహారాల్లో నిబంధనల ఉల్లంఘనపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలకు ఆదేశించారు. గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఐదుగురు వార్డు సభ్యులు చేసిన ఫిర్యాదును అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ చేపట్టి, గ్రామపంచాయతీలో నిధుల వినియోగానికి సంబంధించి పలు అంశాలను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించారు.

విచారణ నివేదిక ఆధారంగా ఫరీద్‌పేట గ్రామ సర్పంచ్ జిడిపల్లి నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ బాలా గౌడ్‌లకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు వారు సమర్పించిన వివరణలను అధికారులు పరిశీలించినప్పటికీ, అవి సంతృప్తికరంగా లేవని నిర్ణయించారు. దీంతో గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా జిల్లా కలెక్టర్ తదుపరి చర్యలు చేపట్టారు.

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 70(4) ప్రకారం సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఉన్న సంయుక్త చెక్-డ్రాయింగ్ అధికారాలపై ఆంక్షలు విధిస్తూ జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ఈ నిర్ణయంతో ఇకపై ఫరీద్‌పేట గ్రామపంచాయతీలో నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపులు, చెక్కుల జారీ ప్రక్రియ మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణలో కొనసాగనుంది.


**ఎంపీవో పరిశీలన తర్వాతే బిల్లులకు అనుమతి**


జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకపై గ్రామపంచాయతీ కార్యదర్శి సమర్పించే అన్ని బిల్లులు, వోచర్లను పాల్వంచ మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాల్సి ఉంటుంది. సంబంధిత బిల్లులు, వోచర్లు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించిన అనంతరం మాత్రమే తదుపరి ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా గ్రామసభ, గ్రామపంచాయతీ సమావేశాల్లో తీసుకున్న తీర్మానాలకు అనుగుణంగా మాత్రమే పంచాయతీ నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. సంబంధిత తీర్మానాలు, అధికారిక అనుమతులు, నిబంధనలకు అనుగుణంగా ఉన్న బిల్లుల ఆధారంగానే సంయుక్త సంతకాలతో చెక్కులు జారీ చేయాలని అధికారులు సూచించారు.

**నిధుల వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యం**

గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ప్రజా అవసరాలు, గ్రామాభివృద్ధి పనుల కోసం వినియోగించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి చెల్లింపునకు సంబంధించిన బిల్లులు, వోచర్లు, తీర్మానాలను భద్రపరచాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిధులు వినియోగించడం, అనుమతులు లేకుండా చెల్లింపులు చేయడం లేదా అధికారుల ఆదేశాలను ఉల్లంఘించడం జరిగితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఫరీద్‌పేట గ్రామపంచాయతీ వ్యవహారంపై తీసుకున్న ఈ చర్యలు గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో మరింత పర్యవేక్షణకు దారితీయనున్నాయి.


The Panchayat Secretary, Gram Panchayat Fareedpet, shall submit all bills, vouchers and connected records relating to Gram Panchayat expenditure to the Mandal Panchayat Officer, Palvancha, for scrutiny and verification before issuance of cheques.
After completion of scrutiny and verification by the Mandal Panchayat Officer, the cheques shall be issued only with the joint signatures of the Sarpanch and Upa-Sarpanch, in accordance with the applicable provisions and prescribed procedure.
The Sarpanch and Upa-Sarpanch of Gram Panchayat Fareedpet are hereby directed not to draw any Gram Panchayat funds unless the concerned bills and [illegible] have been duly scrutinized and verified by the Mandal Panchayat [illegible]
[illegible] Mandal Panchayat Officer, Palvancha shall ensure that all bills submitted by [illegible] scrutinized with reference to the genuineness of the claim, [illegible] availability of funds, and compliance with the provisions of the Telangana Panchayat Raj Act, 2018, rules, guidelines and Government instructions issued thereunder.
The Sarpanch, Upa-Sarpanch and Panchayat Secretary of Gram Panchayat Fareedpet, Palvancha Mandal, and the Mandal Panchayat Officer, Palvancha, are hereby directed to implement the above instructions with immediate effect and comply with the same until further orders.
(By Order)
For Collector (PR Wing)
Kamareddy.
To,
1. The Sarpanch, GP Fareedpet of Palvancha Mandal. (RPAD)
2. The Upa-Sarpanch, GP Fareedpet of Palvancha Mandal. (RPAD)
3. The Panchayat Secretary of GP Fareedpet of Palvancha Mandal. (RPAD)
4. The Mandal Panchayat Officer, Palvancha. (RPAD)
Copy to the
1. The Mandal Parishad Development Officer, MPP, Palvancha. (MPDO is requested to serve the copy to the individuals and acknowledge the same.)
2. The Divisional Panchayat Officer, Kamareddy for information.
3. The Assistant Treasury Officer, Kamareddy, O/o. Dy. Director Distict Treasury Officer, Kamareddy
Copy to
1. CC to the Addl. Collector (LB), Kamareddy
2. CC to the District Collector, Kamareddy


PROCEEDINGS OF THE COLLECTOR (PR WING) KAMAREDDY
[illegible]
Proc. No. A2/287/2026. Dated. 11.09.2026.
Sub:- Panchayat Raj – Gram Panchayat Fareedpet, Palvancha Mandal – Allegations of misuse of Gram Panchayat funds – Petition submitted by five Ward Members – Enquiry conducted – Enquiry Report submitted – Show Cause Notices issued – Explanations submitted by the Sarpanch and Upa-Sarpanch – Explanations found not satisfactory – Restriction on exercise of cheque-drawing powers – Orders – Issued.
Ref:- 1. Smt. Devella Prathyusha (9th Ward), Sri. P. Narsimlu (8th Ward), Smt. Jyothi (7th Ward), Sri. Venkata Swamy Goud (3rd Ward), Smt. Ramadevi (1st Ward) Ward Members of Fareedpet Grampanchayat of Palvancha Mandal, Dt: 22.04.2026 [illegible]
2. Letter No. 79/2026-DLPO/KMR, dated 07.08.2026 of the Divisional Panchayat Officer, Kamareddy.
3. This Office Show Cause Notices No. A2/287/2026-1 & 2, dated 14.08.2026.
4. Explanation dated 24.08.2026 submitted by Sri Jidipally Narsimhareddy, Sarpanch, Gram Panchayat Fareedpet, Palvancha Mandal.
5. Explanation dated 25.08.2026 submitted by Sri Bala Goud, Upa-Sarpanch, Gram Panchayat Fareedpet, Palvancha Mandal.
*****
ORDER:
Through the reference 1st cited a petition was received from five Ward Members of Gram Panchayat Fareedpet, Palvancha Mandal, alleging misuse of Gram Panchayat funds and requesting an enquiry into the allegations.
The Divisional Panchayat Officer, Kamareddy, conducted an enquiry into the matter and submitted the enquiry report vide reference 2nd cited.
Based on the findings and observations contained in the enquiry report, Show Cause Notices were issued to the Sarpanch and Upa-Sarpanch of Gram Panchayat Fareedpet, Palvancha Mandal, calling for their explanation.
In response to the Show Cause Notices, the Sarpanch and Upa-Sarpanch submitted their explanations vide references 4th and 5th cited. The explanations furnished by them is unsatisfactory.
In view of the above, and in the interest of ensuring financial discipline, transparency and strict compliance with the prescribed rules and procedures in the administration of Gram Panchayat Fareedpet, the exercise of cheque drawing powers of the Sarpanch and Upa-Sarpanch under Section 70(4) of the Telangana Panchayat Raj Act, 2018, is hereby restricted until further orders.
Accordingly, the Mandal Panchayat Officer, Palvancha, is hereby directed to scrutnize and verify all bills, vouchers and connected records relating to expenditure of Gram Panchayat Fareedpet before issuance of any cheque. Such expenditure shall be supported by the requisite resolutions/approvals of the Gram Panchayat and Gram Sabha, and shall be in accordance with the rules and guidelines in force.

# హనుమాన్ నామస్మరణతో మార్మోగిన కిష్టాపూర్

**హనుమాన్ చాలీసా పారాయణం తొలి వార్షికోత్సవం ఘనంగా..**
**భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందించిన శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్**



**బీర్కూర్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** కిష్టాపూర్ గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం తొలి వార్షికోత్సవ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఏడాది కాలంగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం విజయవంతంగా పూర్తి కావడంతో భక్తుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. వేడుకల్లో భాగంగా ముందుగా ఆడపడుచులు మంగళహారతులతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ ఆధ్వర్యంలో భక్తులంతా సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తుల హనుమాన్ నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మనస్సుకు ప్రశాంతత, ఏకాగ్రత, ధైర్యాన్ని కలిగించేందుకు దోహదపడుతుందని తెలిపారు. హనుమంతుడి భక్తి, సేవాభావం, క్రమశిక్షణ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. నిత్యం భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసాను పారాయణం చేయడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవచ్చని చెప్పారు.

హనుమాన్ చాలీసా పారాయణం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలను వివరిస్తూ.. భక్తితో స్వామివారిని స్మరించడం మనస్సును ప్రశాంతంగా ఉంచేందుకు, సానుకూల ఆలోచనలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కష్టసమయాల్లో ధైర్యంగా ముందుకు సాగేందుకు హనుమంతుడి జీవితంలోని ఆదర్శాలు స్ఫూర్తినిస్తాయని అన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

కిష్టాపూర్‌లో ఏడాది కాలంగా హనుమాన్ చాలీసా పారాయణం నిరంతరంగా కొనసాగడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తిభావం, ఐక్యత మరింత పెంపొందిందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

# చెట్లు నరికిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్
# ఎఫ్ ఆర్ ఓ రమేష్



**గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి )** అటవీ భూమిలో చెట్లు నరికి సాగుకు ప్రయత్నించిన వ్యక్తిని అటవీ అధికారులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గాంధారి మండలం సోమారం తాండ బీట్ పరిధిలోని కంపార్ట్‌మెంట్ నంబర్ 754లో చెట్లు నరికి భూమిని సాగులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన సోమారం గ్రామానికి చెందిన కేతావత్ జీవన్ పై అటవీ అధికారులు కేసు నమోదు చేశారు.నిందితుడిని ఎల్లారెడ్డి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎఫ్‌ఆర్‌ఓ రమేష్ తెలిపారు. దీంతో జీవన్‌ను నిజామాబాద్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. అటవీ భూములను ఆక్రమించడం, చెట్లను నరికివేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎఫ్‌ఆర్‌ఓ హెచ్చరించారు. అటవీ సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

# ఎం ఈ ఓ శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా బధిరుల దినోత్సవం




**గాంధారి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం లోని గండివేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బధిరుల దినోత్సవం ప్రాధాన్యత, దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. వినికిడి లోపం ఉన్నవారితో పాటు ఇతర దివ్యాంగులకు ప్రభుత్వం విద్య, ఆర్థిక, ఉపాధి రంగాల్లో అనేక అవకాశాలు కల్పిస్తోందన్నారు. దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య మాట్లాడుతూ.. భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడంతో పాటు ఫిజియోథెరపీ, ట్రావెలింగ్, ఎస్కార్ట్ సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆరు నెలలకు దివ్యాంగుల నిర్ధారణ శిబిరాలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలను అందజేస్తున్నామని చెప్పారు.ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఉన్నత విద్యలో రిజర్వేషన్, ఉద్యోగాల్లో రిజర్వేషన్‌తో పాటు వివాహ ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు. ఉచిత బస్ పాస్‌లు, రైలు ప్రయాణంలో రాయితీలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యాపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశలింగం, రాజేందర్, సాయిలు, రోహిత్, శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తడి హిప్పర్గలో ఘనంగా పింఛన్ల వెరిఫికేషన్ కార్యక్రమం

**మండల పంచాయతీ అధికారి, సర్పంచ్ సమక్షంలో లబ్ధిదారుల పరిశీలన**



**మద్నూర్ సెప్టెంబర్ 26 : ( ప్రజాజ్యోతి )** తడి హిప్పర్గ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు పింఛన్ల లబ్ధిదారుల అర్హత వెరిఫికేషన్ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పంచాయతీ అధికారి (ఫ్రీూ) మరియు స్థానిక సర్పంచ్ హాజరయ్యారు. గ్రామంలోని వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లతో పాటు వివిధ రకాల ప్రభుత్వ సామాజిక భద్రతా పింఛన్ల లబ్ధిదారుల అర్హతలను, వారి వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతోనే ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలందరికీ పింఛన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు సహకరిస్తారని, అర్హులెవరూ నష్టపోకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి,జ్యోతి జాదవ్. వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, పింఛను లబ్ధిదారులు పాల్గొని తమ వివరాలను సరిచూసుకున్నారు.

# తడిహిప్పర్గా యూపీఎస్ పాఠశాలలో రెండో విడత యూనిఫాంల పంపిణీ.

**మద్నూర్ సెప్టెంబర్ 26: (ప్రజాజ్యోతి )** తడిహిప్పర్గా: స్థానిక మండల పరిధిలోని తడిహిప్పర్గా ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల (ఖురూ)లో శనివారం విద్యార్థులకు రెండో విడత స్కూల్ యూనిఫాంలను అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన విద్యార్థులందరికీ ఈ దుస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాల యూనిఫాం ధరించి క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని కోరారు. సకాలంలో యూనిఫాంలు అందించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ (ావీజ) కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె. ఉప సర్పంచ్ అంజలి ప్రలాడ్ సూర్యవంశీ.. వి ఓ ఏ భీంరావు. వాగమరే. విషవజిత అల్లంవార్. సురేష్ కంకర్నె. షైక్ అల్లి. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో ఘనంగా అండర్-14 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

**బాలబాలికల టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ విజయవంతం**
**తిర్మలాపూర్ క్యాంప్‌లో అండర్-14, 17 ఆర్చరీ జిల్లా స్థాయి ఎంపికలు**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బ్యాడ్మింటన్ అకాడమీలో అండర్-14 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలు, పాఠశాలల నుంచి ప్రతిభ కలిగిన బాలబాలికలు ఈ ఎంపికలకు హాజరై ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అత్యుత్తమ ఆటతీరును కనబరిచారు. ఈ సందర్భంగా క్రీడాకారుల మధ్య ఆసక్తికరంగా పోటీలు జరిగాయి. అండర్-14 విభాగంలో బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఆటలో చురుకుదనం, ఏకాగ్రత, వేగం, పట్టుదలతో పాటు క్రీడా స్ఫూర్తిని కనబరిచిన క్రీడాకారులను సెలక్షన్ కమిటీ పరిశీలించింది. ప్రతిభ ఆధారంగా తదుపరి స్థాయి పోటీలకు అర్హత సాధించే క్రీడాకారులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**తిర్మలాపూర్ క్యాంప్‌లో ఆర్చరీ సెలక్షన్స్**

కామారెడ్డి జిల్లా పరిధిలోని జెడ్పీహెచ్‌ఎస్ తిర్మలాపూర్ క్యాంప్‌లో సంయుక్త జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలురు, బాలికల ఆర్చరీ సెలక్షన్స్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. లక్ష్యాన్ని గురిచూసి బాణాలను సంధిస్తూ క్రీడాకారులు తమ ఏకాగ్రత, నైపుణ్యాలను ప్రదర్శించారు. ఆర్చరీ ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను అధికారులు, ఎంపిక కమిటీ సభ్యులు పరిశీలించారు. క్రీడాకారుల ప్రదర్శన ఆధారంగా ప్రతిభావంతులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టారు. చిన్న వయసులోనే విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచడం పట్ల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలల నుంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించేందుకు ఇలాంటి సెలక్షన్స్ ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. క్రీడల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందుతాయని తెలిపారు.

బ్యాడ్మింటన్, ఆర్చరీ ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో పోటీపడ్డారు. ఎంపికైన క్రీడాకారులకు తదుపరి పోటీలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.



# కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇదేం దుస్థితి?

తాగునీటికి తిప్పలు..
బాత్‌రూమ్‌లలో నీటి కటకట
ఉదయం 8 గంటల డ్యూటీకి 10 గంటలైనా రాని సిబ్బంది?
ల్యాబ్‌లు ఆలస్యంగా తెరుస్తున్నారంటూ రోగుల ఫిర్యాదులు
రిపోర్టుల కోసం గంటల తరబడి ఎదురుచూపులు..
మధ్యాహ్నానికే సేవలు నిలిచిపోతున్నాయంటూ ఆరోపణలు
"ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు" ప్రకటనలు..
క్షేత్రస్థాయిలో మాత్రం భిన్న పరిస్థితులంటున్న రోగులు
ఆసుపత్రి నిర్వహణపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని డిమాండ్




**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** జిల్లా నలుమూలల నుంచి ప్రతిరోజూ వందలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం ఆశ్రయించే కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు, సిబ్బంది విధుల నిర్వహణపై రోగులు, వారి బంధువుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు ఆసుపత్రిలో తాగునీటి సమస్య, బాత్‌రూమ్‌లలో నీటి కొరత, పరిశుభ్రతపై ఇబ్బందులు ఉన్నాయని రోగుల బంధువులు ఆరోపిస్తుండగా.. మరోవైపు ఉదయం విధులకు సిబ్బంది ఆలస్యంగా హాజరవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రత్యేకంగా నర్సింగ్ సిబ్బంది ఉదయం 8 గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ కొన్నిసార్లు 10 గంటల వరకు కూడా విధులకు హాజరు కావడం లేదని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. అలాగే రక్త, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు కూడా ఉదయం నిర్ణీత సమయానికి అందుబాటులోకి రావడం లేదని, పరీక్షల కోసం వచ్చిన రోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని చెబుతున్నారు.

ఉదయం 8 గంటల డ్యూటీ.. 10 గంటల వరకు ఎదురుచూపులే?

ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది ఉదయం 8 గంటలకు విధులకు హాజరు కావాల్సి ఉంటుందని రోగుల బంధువులు పేర్కొంటున్నారు. అయితే కొన్ని విభాగాల్లో సిబ్బంది ఆలస్యంగా రావడం వల్ల ఉదయం వేళల్లో వైద్య సేవలపై ప్రభావం పడుతోందని వారు ఆరోపిస్తున్నారు.

ఉదయం వైద్యుల వద్దకు వెళ్లే ముందు రోగులకు నర్సింగ్ సేవలు, వివిధ పరీక్షలు, రక్త నమూనాల సేకరణ వంటి ప్రక్రియలు అవసరం అవుతాయి. ఈ సమయంలో సిబ్బంది అందుబాటులో లేకపోతే రోగులు, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు.

"ఉదయం తొందరగా ఆసుపత్రికి వచ్చాం.. కానీ సంబంధిత సిబ్బంది అందుబాటులోకి వచ్చే వరకు వేచి చూడాల్సి వస్తోంది" అంటూ కొందరు రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ల్యాబ్‌లు ఎప్పుడు తెరుస్తారు?

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు వచ్చే రోగుల సంఖ్య అధికంగా ఉంటుంది. రక్త పరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షలు వైద్య చికిత్సలో కీలకమైనవి. అయితే ల్యాబ్ సిబ్బంది ఉదయం 8 గంటలకే విధులు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో 10 గంటల వరకు ల్యాబ్ తెరుచుకోవడం లేదని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు.

దీంతో ఉదయం నుంచే పరీక్షల కోసం వచ్చిన రోగులు, గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చిన కుటుంబ సభ్యులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని చెబుతున్నారు.

ల్యాబ్ సేవలు ఆలస్యంగా ప్రారంభమైతే పరీక్షలు ఆలస్యం కావడంతో పాటు వైద్యుల వద్ద తదుపరి చికిత్స కూడా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని రోగుల బంధువులు పేర్కొంటున్నారు.

రిపోర్టుల కోసం కూడా నిరీక్షణే!

పరీక్షలు నిర్వహించిన తర్వాత రిపోర్టులు పొందేందుకు కూడా రోగులు ఎదురుచూడాల్సి వస్తోందని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఉదయం నుంచి పరీక్షలు చేయించుకున్న రోగులకు రిపోర్టులు అందే సమయం విషయంలో స్పష్టత లేకపోవడంతో వారు ఆసుపత్రిలోనే గంటల తరబడి ఉండాల్సి వస్తోందని పలువురు చెబుతున్నారు.

ముఖ్యంగా దూర గ్రామాల నుంచి వచ్చిన రోగులకు ఈ ఆలస్యం మరింత ఇబ్బందికరంగా మారుతోంది. ఒకే రోజు వైద్య పరీక్షలు, రిపోర్టులు, డాక్టర్ సలహా పూర్తిచేసుకుని తిరిగి గ్రామాలకు వెళ్లాలని భావించిన వారికి సమయం వృథా అవుతోందని అంటున్నారు.

మధ్యాహ్నం 12 గంటలకే తాళం?

ఇంకా రోగుల నుంచి వినిపిస్తున్న మరో ఆరోపణ మరింత చర్చనీయాంశంగా మారింది. రిపోర్టులు అందించే కౌంటర్ లేదా సంబంధిత కార్యాలయం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సేవలు అందించాల్సి ఉన్నప్పటికీ, మధ్యాహ్నం 12 గంటలకే సిబ్బంది వెళ్లిపోతున్నారని, కార్యాలయానికి తాళం వేస్తున్నారని కొందరు రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు.

"మాకు రిపోర్టు కావాలి.. కానీ కార్యాలయం మూసి ఉంది. ఎవరిని అడగాలో తెలియడం లేదు" అంటూ రోగులు ఇబ్బందులు పడుతున్నారని వారు చెబుతున్నారు.

అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ఆసుపత్రి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

తాగేందుకు నీళ్లు లేవు.. బాత్‌రూమ్‌లలోనూ కటకట

సిబ్బంది విధుల నిర్వహణపై ఫిర్యాదులతో పాటు ఆసుపత్రిలో తాగునీటి సమస్య కూడా రోగులకు ఇబ్బందిగా మారిందని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల తర్వాత తాగునీరు అందుబాటులో ఉండడం లేదని రోగుల బంధువులు చెబుతున్నారు.

రోగులు, వారి కుటుంబ సభ్యులు నీటి కోసం ఆసుపత్రి బయటకు వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. కొందరు బయట నుంచి నీటిని కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాత్‌రూమ్‌లలో కూడా నీటి సరఫరా సక్రమంగా లేదని, దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి.

పరిశుభ్రతపైనా ఫిర్యాదులు

ఆసుపత్రి వంటి ప్రాంతాల్లో పరిశుభ్రత అత్యంత కీలకం. అయితే బాత్‌రూమ్‌లలో నీటి సమస్యతో పాటు పరిశుభ్రత నిర్వహణపై కూడా రోగుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో వృద్ధులు, మహిళలు, చిన్నారులు, బలహీనంగా ఉన్న రోగులు ఉంటారు. వారికి బాత్‌రూమ్‌లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.

నీటి సరఫరా సక్రమంగా లేకపోతే బాత్‌రూమ్‌ల పరిశుభ్రతను నిర్వహించడం కూడా కష్టమవుతుందని రోగుల బంధువులు చెబుతున్నారు.

ప్రకటనల్లో సౌకర్యాలు.. క్షేత్రస్థాయిలో మాత్రం?

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నామని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తరచూ చెబుతున్నారు.

అయితే జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలోనే తాగునీరు, బాత్‌రూమ్‌లు, ల్యాబ్ సేవల సమయపాలన, రిపోర్టుల పంపిణీ, సిబ్బంది విధుల హాజరు వంటి అంశాలపై ఫిర్యాదులు రావడం చర్చనీయాంశంగా మారింది.

ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు ప్రజలకు వాస్తవంగా ఎంతవరకు అందుతున్నాయి? ఆసుపత్రిలో సిబ్బంది హాజరును ఎవరు పర్యవేక్షిస్తున్నారు? ల్యాబ్‌లు నిర్ణీత సమయానికి ఎందుకు ప్రారంభం కావడం లేదనే ప్రశ్నలు రోగుల బంధువుల నుంచి వినిపిస్తున్నాయి.

బయోమెట్రిక్ హాజరు.. ఆకస్మిక తనిఖీలు అవసరం

ఆసుపత్రిలో సిబ్బంది విధుల సమయపాలనను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సిబ్బంది హాజరును బయోమెట్రిక్ లేదా ఇతర పారదర్శక విధానాల ద్వారా పర్యవేక్షించడంతో పాటు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అంటున్నారు.

ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సిన సేవలు వాస్తవంగా ఏ సమయంలో ప్రారంభమవుతున్నాయి? ల్యాబ్‌లు నిర్ణీత సమయానికి తెరుచుకుంటున్నాయా? రిపోర్టుల పంపిణీ కౌంటర్లు నిర్దేశిత సమయం వరకు పనిచేస్తున్నాయా? అనే అంశాలను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించాలని కోరుతున్నారు.

రోగులే ఎందుకు తిరగాలి?

ఆసుపత్రికి వచ్చే రోగులు ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని పరీక్షల కోసం ఒక విభాగం నుంచి మరో విభాగానికి పంపుతూ, అక్కడ సిబ్బంది కోసం వేచి ఉండే పరిస్థితి ఏర్పడితే వారి ఇబ్బందులు మరింత పెరుగుతాయి.

ప్రత్యేకంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే పేద కుటుంబాలకు సమయం, ప్రయాణ ఖర్చులు కూడా భారంగా మారుతాయి. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అందాల్సిన ప్రతి సేవ నిర్ణీత సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సాయంత్రం తర్వాత నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

తాగునీటి సమస్య సాయంత్రం వేళల్లో ఎక్కువగా కనిపిస్తోందని ఫిర్యాదులు రావడంతో, అధికారులు ఉదయం మాత్రమే కాకుండా సాయంత్రం, రాత్రి వేళల్లో కూడా ఆసుపత్రిని తనిఖీ చేయాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

నీటి ట్యాంకుల్లో సరిపడా నీరు ఉందా? మోటార్లు పనిచేస్తున్నాయా? పైపులైన్లలో సమస్య ఉందా? తాగునీటి పాయింట్లు పనిచేస్తున్నాయా? బాత్‌రూమ్‌లకు నీరు చేరుతోందా? అనే అంశాలను పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

నీటి సరఫరాలో సాంకేతిక సమస్య ఉంటే శాశ్వత పరిష్కారం చేసే వరకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, అదనపు నీటి నిల్వలు ఏర్పాటు చేయాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

అలాగే ఆసుపత్రిలో తాగునీటి పాయింట్లను స్పష్టంగా గుర్తించి, అవి 24 గంటలూ పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని సూచిస్తున్నారు.

రోగుల ఫిర్యాదులకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి

ఆసుపత్రిలో నీరు లేకపోయినా, ల్యాబ్ ఆలస్యంగా తెరిచినా, రిపోర్టులు అందకపోయినా లేదా సిబ్బంది అందుబాటులో లేకపోయినా రోగులు వెంటనే ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ లేదా ఫిర్యాదు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత విభాగం స్పందించే విధంగా వ్యవస్థ ఉండాలని అంటున్నారు.

ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీ చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తలెత్తుతున్నట్లు చెబుతున్న ఈ సమస్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

ముఖ్యంగా ఉదయం 8 గంటల సమయంలో, ల్యాబ్ ప్రారంభ సమయాల్లో, మధ్యాహ్నం రిపోర్టుల పంపిణీ సమయంలో, సాయంత్రం 4 గంటల తర్వాత ఆసుపత్రిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటే క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వస్తాయని ప్రజలు పేర్కొంటున్నారు.

హైలైట్

"ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్యం మాత్రమే కాదు.. కనీస సౌకర్యాలు కూడా అందాలి"

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రధాన వైద్య ఆధారం. ఇలాంటి ఆసుపత్రిలో తాగునీరు, బాత్‌రూమ్‌ల నీటి సరఫరా, పరిశుభ్రత, ల్యాబ్ సేవలు, రిపోర్టుల పంపిణీ, సిబ్బంది సమయపాలన వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

రోగుల నుంచి వస్తున్న ఫిర్యాదులు వాస్తవమైతే వాటిపై వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వడంతో పాటు, ఆసుపత్రిలో సేవలు నిర్దేశిత సమయాల్లో అందుతున్నాయా లేదా అన్నది పారదర్శకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఇకనైనా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, రోగులకు 24 గంటలూ తాగునీరు, పరిశుభ్రమైన బాత్‌రూమ్‌లు, నిర్ణీత సమయానికి ల్యాబ్ సేవలు, రిపోర్టుల పంపిణీ, సమయపాలనతో కూడిన సిబ్బంది సేవలు అందేలా చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి

# ఎల్లారెడ్డిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి )**తెలంగాణ వీరవనిత, తొలి భూ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ సభ్యులు, రజక సంఘం సభ్యులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఐలమ్మ త్యాగాలను, పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. 1895 సెప్టెంబర్ 26న జన్మించిన చిట్యాల ఐలమ్మ బాల్యంలోనే చిట్యాల నరసయ్యతో వివాహం జరిగింది. ఐదుగురు కుమారులు, ఒక కుమార్తెకు జన్మనిచ్చిన ఆమె 1985 వరకు 90 సంవత్సరాలు జీవించారు. 1940-44 మధ్య కాలంలో విసునూరు దేశ్ ముఖ్, రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిన ధీరవనిత ఐలమ్మ. దొర అని పిలవకపోతే అఘాయిత్యాలు, అవమానాలు, దౌర్జన్యాలు చేసే ఆ కాలంలో ధైర్యంగా నిలబడింది. విసునూరు కొండల్ రావు వద్ద 40 ఎకరాల భూమి ఉంటే అందులో 4 ఎకరాలు కౌలుకు తీసుకుని, దాన్ని సాగు చేసి సొంత ఇల్లు నిర్మించుకుంది. బహుజనులు కూలీకి వెళ్లాలే తప్ప కౌలు చేయకూడదన్న నిబంధనను ధిక్కరించి పోరాడింది. దొరల భూమిని పేదలకు పంచే ఉద్యమంలో భాగంగా 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారు. ఐలమ్మ సాగించిన భూ పోరాటంలో 4,000 మంది బహుజనులు అమరులయ్యారు. కానీ ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి బహుజనులకు పంపిణీ అయింది. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు చాకలి సాయిప్రసాద్, చాకలి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ సభ్యులు మర్లు సాయిబాబా, కుశలకంటి సాయిలు, కర్రోల మొగులయ్య, బేగరి గౌతమ్, చూడ సంజీవులు, రోడ్డ సాయిబాబా, మేగావత్ కనిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు

**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 26.** లింగంపేట మండలంలోని సజ్జన్ పల్లి గ్రామంలో శనివారం ఉదయం 10 గంటలకు మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ శ్రీ వంచ అంజల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో గల పాఠశాలల నుండి అండర్-14 విభాగంలో బాలబాలికల 14 టీమ్‌లు, అండర్-17 విభాగంలో బాలబాలికల 12 టీమ్‌లు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి.



పోటీల ఫలితాలు:

అండర్-17 బాలుర విభాగం:
ప్రథమ విజేత: టీజీ ఎంఆర్ఎస్
ద్వితీయ విజేత: జడ్.పి.హెచ్.ఎస్ పర్మల్ల

అండర్-17 బాలికల విభాగం:
ప్రథమ విజేత: టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (జి) లింగంపేట్
ద్వితీయ విజేత: జడ్.పి.హెచ్.ఎస్ పోతాయిపల్లి

అండర్-14 బాలికల విభాగం:
ప్రథమ విజేత: యుపిఎస్ సజ్జన్ పల్లి
ద్వితీయ విజేత: టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (జి) లింగంపేట్.

అండర్-14 బాలుర విభాగం:
ప్రథమ విజేత: టీజీ ఎంఆర్ఎస్ (బి)
ద్వితీయ విజేత: జడ్.పి.హెచ్.ఎస్ నల్లమడుగు విద్యార్థులు గెలుపొందారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు సాయన్నతో పాటు వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వసుధ, శోభారాణి, వాహిద్ సిద్ధిఖీ, వేణుగోపాల్, కోటేశ్వర్ రావు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ సిద్ధవ్వ ఉప సర్పంచ్ కిష్టయ్య ఏపీసి చైర్మన్ లావణ్య తో పాటు గ్రామ ప్రజలందరూ విశేషంగా పాల్గొన్నారు.
పోటీల అనంతరం విజేతలకు మండల విద్యాశాఖాధికారి శ్రీ వంచ అంజల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి)** తెలంగాణ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డి మరియు భిక్నూర్ ప్రాంతాల్లోని హోటల్స్, రెస్టారెంట్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు,లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేకుండా ఆహార వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించడం జరిగింది.

**తీసుకున్న చర్యలు..!**

ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వారికి మరియు పరిశుభ్రత పాటించని వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఆహారంలో వాడేందుకు నిల్వ ఉంచిన సింథటిక్ ఫుడ్ కలర్స్ ను అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. అనుమానిత ఆహార శాంపిల్స్ సేకరించి విశ్లేషణ నిమిత్తం స్టేట్ ఫుడ్ లాబొరేటరీ, నాచారంకు పంపడం జరిగింది. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# నూతన ఎంపీడీవోకు ఘన సన్మానం



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 26** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను మండల సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దామరంచ సొసైటీ మహాజన సమావేశం

**బీర్కూర్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) మహాజన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంఘానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి వెంకటేష్ సంఘం ఆదాయ, వ్యయ వివరాలను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం సొసైటీ కార్యకలాపాలు, సభ్యుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. సొసైటీ అభివృద్ధికి సభ్యుల సహకారం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, కార్యదర్శి వెంకటేష్, డైరెక్టర్లు, సర్పంచ్ బోయిని శంకర్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సొసైటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# క్యాసంపల్లిలో వి.బి.జి.-రామ్-జీపై విస్తృత శిక్షణ

**వికసిత గ్రామ పంచాయతీ ప్లాన్‌పై సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన**

**గ్రామ మ్యాప్‌లో అభివృద్ధి పనులు, వనరుల గుర్తింపుపై ప్రాక్టికల్ శిక్షణ**

**నీటి సంరక్షణకు ప్రాధాన్యత.. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి**

**ఫామ్ పాండ్లు, సోక్‌పిట్లతో భూగర్భ జలాలను పెంచాలి**

**నాలుగు మండలాల సర్పంచులు, అధికారులు, కార్యదర్శుల హాజరు**

**శిక్షణను పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను క్షేత్రస్థాయిలో గుర్తించి, గ్రామాల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పక్కా ప్రణాళికలు రూపొందించాలని అధికారులు సూచించారు. గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, నీటి వనరులు, పారిశుధ్య సదుపాయాలు, రహదారులు తదితర అభివృద్ధి అంశాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టే విధానంపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులకు అవగాహన కల్పించారు.

కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి రైతు వేదికలో శనివారం ఉదయం వి.బి.జి.-రామ్-జీ కార్యక్రమం కింద వికసిత గ్రామ పంచాయతీ ప్లాన్ (వి జి పి పి)పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, తాడ్వాయి మండలాలకు చెందిన మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు, ఎంపీఓలు, వి.బి.జి.-రామ్-జీ సిబ్బంది ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళికలు

గ్రామ పంచాయతీల పరిధిలో రాబోయే కాలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ముందుగానే గుర్తించి, వాటికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులు తెలిపారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న సమస్యలు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్‌లో అవసరమయ్యే సదుపాయాలను గుర్తించి వాటిని గ్రామాభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాలని సూచించారు.

గ్రామాభివృద్ధి ప్రణాళిక కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే విధంగా ఉండాలని పేర్కొన్నారు. పనులకు ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామ మ్యాప్‌పై ప్రాక్టికల్ శిక్షణ

శిక్షణ కార్యక్రమంలో గ్రామ మ్యాప్ తయారీ, మ్యాప్‌లో గ్రామానికి సంబంధించిన వివిధ అంశాలను గుర్తించడం, ప్రస్తుతం ఉన్న సదుపాయాలను నమోదు చేయడం, భవిష్యత్‌లో అవసరమయ్యే అభివృద్ధి పనులను గుర్తించడం వంటి అంశాలపై సర్పంచులు, కార్యదర్శులకు ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు.

గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రహదారులు, తాగునీటి వనరులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య సదుపాయాలు, ప్రజా వినియోగ ప్రాంతాలు, వ్యవసాయ భూములు, నీటి ప్రవాహ మార్గాలు తదితర అంశాలను గ్రామ మ్యాప్‌లో గుర్తించాలని సూచించారు. అదే విధంగా ఇంకా ఎక్కడ రహదారి అవసరం ఉంది, ఎక్కడ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి, ఎక్కడ నీటి వసతి అవసరం ఉంది, ఎక్కడ పారిశుధ్య సమస్య ఉంది అనే అంశాలను కూడా మ్యాప్‌లో గుర్తించి ప్రణాళికలో చేర్చే విధానాన్ని వివరించారు.

శిక్షణలో పాల్గొన్న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు స్వయంగా గ్రామ మ్యాప్‌లో వివిధ అభివృద్ధి అంశాలను గుర్తిస్తూ వివరాలను నమోదు చేశారు. సమస్యను గుర్తించడం మాత్రమే కాకుండా, దాని పరిష్కారానికి అవసరమైన పని, వనరులు, సంబంధిత శాఖ, అమలు విధానం వంటి అంశాలను కూడా ప్రణాళికలో పొందుపరచాలని అధికారులు సూచించారు.

నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత

వికసిత గ్రామ పంచాయతీ ప్లాన్‌లో నీటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. రాబోయే తొమ్మిది నెలల కాలానికి, అంటే అక్టోబర్ 1వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న నీటి వనరులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు, వర్షపు నీటిని సాధ్యమైనంత ఎక్కువగా భూమిలోకి ఇంకేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలోని నీటి అవసరాలను అంచనా వేసుకుని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు

వర్షపు నీటి సంరక్షణలో భాగంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. ఇంటి పైకప్పులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

ప్రతి కుటుంబానికి ఇంకుడు గుంతల ప్రయోజనాలను వివరించి, గ్రామ పంచాయతీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.

వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్లు

వ్యవసాయ భూముల్లో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని శిక్షణలో సూచించారు. గ్రామంలోని వ్యవసాయ భూములు, నీటి ప్రవాహ మార్గాలు, భౌగోళిక పరిస్థితులను పరిశీలించి అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు.

వర్షాకాలంలో వచ్చే నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే విధంగా ఫామ్ పాండ్లను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. రైతులకు ఉపయోగపడే నీటి సంరక్షణ పనులను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో వాటిని అమలు చేయాలని అధికారులు తెలిపారు.

సోక్‌పిట్ల ఏర్పాటుతో పారిశుధ్యానికి మెరుగులు

గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు మురుగు నీటి నిర్వహణకు సోక్‌పిట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మురుగు నీరు రోడ్లపైకి, నివాస ప్రాంతాల్లోకి చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సాధ్యమైన ప్రాంతాల్లో సోక్‌పిట్లను ఏర్పాటు చేసి నీటిని భూమిలోకి ఇంకేలా చేయడంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య సమస్యలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ, పారిశుధ్యం రెండింటినీ సమన్వయం చేస్తూ గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.

గ్రామ అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించాలి

ప్రతి గ్రామానికి ఒకే విధమైన ప్రణాళిక కాకుండా, ఆయా గ్రామాల స్థానిక పరిస్థితులు, ప్రజల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులు సూచించారు.

గ్రామంలోని ప్రతి ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించాలని తెలిపారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, విద్యుత్, వ్యవసాయం తదితర రంగాల్లో అవసరాలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

శిక్షణను పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో

క్యాసంపల్లి రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్ పరిశీలించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పొందుతున్న శిక్షణను పరిశీలించి, గ్రామాభివృద్ధి ప్రణాళిక తయారీలో క్షేత్రస్థాయి సమాచారం అత్యంత కీలకమని తెలిపారు.

గ్రామాల అవసరాలను ముందుగానే గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

గ్రామ ప్రజల సమస్యలను సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ మ్యాప్‌లో నమోదు చేసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని పేర్కొన్నారు.

నాలుగు మండలాల అధికారుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, తాడ్వాయి మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఆయా మండలాల పరిధిలో గ్రామాభివృద్ధికి సంబంధించి ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన పనులు, గ్రామ మ్యాప్‌లో నమోదు చేయాల్సిన అంశాలపై అధికారులు పరస్పరం చర్చించారు.

కామారెడ్డి మండల ఎంపీడీవో హెప్సీబా రాణి, ఏపీవో అన్నపూర్ణతో పాటు ఆయా మండలాల అధికారులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది.

శాఖల మధ్య సమన్వయంతో పనులు

గ్రామాల సమగ్ర అభివృద్ధికి వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, నీటి వనరులు, పారిశుధ్యం తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తే గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల అవసరాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.

భవిష్యత్ అవసరాలపై దృష్టి

గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపొందించే సమయంలో కేవలం ప్రస్తుతం ఉన్న సమస్యలను మాత్రమే కాకుండా భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని అధికారులు సూచించారు. జనాభా పెరుగుదల, నీటి అవసరాలు, రహదారులు, పారిశుధ్యం, విద్యా సదుపాయాలు, ప్రజా సేవలు తదితర అంశాలను ముందుగానే అంచనా వేసుకుని ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.

రాబోయే తొమ్మిది నెలల కాలంలో గ్రామ పంచాయతీల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసి, గ్రామాలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

శిక్షణను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

క్యాసంపల్లిలో నిర్వహించిన శిక్షణలో తెలుసుకున్న అంశాలను ఆయా గ్రామ పంచాయతీల్లో క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అధికారులు సూచించారు. ప్రతి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తమ గ్రామంలోని సమస్యలు, అవసరాలు, వనరులను పరిశీలించి వాటిని గ్రామాభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాలని తెలిపారు.

గ్రామ మ్యాప్ ఆధారంగా అభివృద్ధి పనులను గుర్తించడం, వాటికి ప్రాధాన్యత నిర్ణయించడం, నీటి సంరక్షణకు చర్యలు చేపట్టడం, శాఖల మధ్య సమన్వయం సాధించడం ద్వారా గ్రామాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు శిక్షణలో చురుకుగా పాల్గొని గ్రామ మ్యాప్‌లో వివిధ అభివృద్ధి అంశాలను గుర్తించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి వి.బి.జి.-రామ్-జీ కార్యక్రమం కింద అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుని, గ్రామస్థాయిలో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని అధికారులు సూచించారు.

# ఖైరతాబాద్ చుట్టూ రాజకీయాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలకు ఇప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం కేంద్ర బిందువుగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు పడడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇది అధికార కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. జీహెచ్ఎంసీ పరిధిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది సరికొత్త రాజకీయ అవకాశాన్ని ఇస్తోంది. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే ఫిరాయింపుల చట్టం వల్ల ఆయన తన ఎమ్మెల్యే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నిక కేవలం ఒక స్థానానికి పరిమితం కాలేదు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచుకోవడానికి, అలాగే బీఆర్ఎస్ బలమైన పునాదులను దెబ్బతీయడానికి కాంగ్రెస్‌కు ఇది పెద్ద అవకాశంగా చెప్పవచ్చు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో దానం నాగేందర్ మరోసారి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.




ఒకవేళ ఆయన గెలిస్తే, కేబినెట్ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇది కాంగ్రెస్ పార్టీకి రెండు ప్రయోజనాలను కల్పించే అవకాశం ఉంది. ఒకటి.. హైదరాబాద్ నగరానికి రాష్ట్ర మంత్రివర్గంలో బలమైన ప్రాతినిధ్యం లభిస్తుంది. రెండు.. మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించినట్లవుతుంది. ప్రస్తుతం కేబినెట్లో ఈ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేదు. కొండా సురేఖ తొలగింపు తర్వాత తలెత్తిన రాజకీయ శూన్యతను పూడ్చడానికి ఈ పరిణామం ఉపయోగపడవచ్చు. మరోవైపు ఈ ఉపఎన్నిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి పెద్ద పరీక్షగా నిలవనుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నగరంలో ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. ఆ తర్వాత జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్,, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. అయినా.. హైదరాబాద్ రాజకీయాలపై పట్టు సాధించాల్సిన అవసరం సీఎం రేవంత్ రెడ్డికి ఉంది. మరోవైపు.. గతంలో బీఆర్ఎస్‌తో ఎన్నికల అవగాహన కలిగి ఉన్న మజ్లిస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాల్లో సమర్థిస్తోంది. ఈ మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య.. ఖైరతాబాద్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహాలు రచిస్తుంది.. అనేది వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ.. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలకడం ఖాయం.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 26** లింగంపేట్ మండలం బానాపూర్ గ్రామానికి చెందిన మంద రాజయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు, అప్పటికే తన దగ్గర ఉన్న పైసలతో వైద్యం చేయించుకున్నారు చాలా ఇబ్బందుల్లో ఉన్న రాజయ్య కుటుంబం. అత్యవసర శస్త్ర చికిత్స కు అవసరమైన ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మదన్మోహన్ ను ఆశ్రయించారు. మంద రాజయ్య వైద్య చికిత్సకు రూపాయలు 2.50 లక్షల ఎల్ ఓ సి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ క్యాంపు కార్యాలయం వెల్లడించడం జరిగింది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాజయ్యకు అత్యవసర చికిత్స అవసరమని వైద్యులు సూచించిన నేపథ్యంలో ఎమ్మెల్యేను ఆయన కుటుంబ సభ్యులు సంప్రదించినట్లు తెలిపారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే 2,50 ,000 ఎల్ వో సి మంజూరు చేయించినట్లు ప్రకటనలు పేర్కొన్నారు ఈ సహాయంతో రాజయ్య చికిత్సకు ఆర్థికంగా సహాయం అందినందుకు, అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బోర్ మోటర్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు.



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 26.** లింగంపేట్ మండల పరిధిలో బాయంపల్లి తండాలో అమూల్య ఆశ్రమం వద్ద బోరుకు అమర్చిన సింగిల్ ఫేస్ మోటార్ కనిపించలేదని రైతు అవాక్కయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ను దొంగిలించి ఉంటారని అనుమానంతో తాండాకు చెందిన మాలోత్ రవీందర్ లింగంపేట్ పోలీస్ స్టేషన్లో రవీందర్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు విచారణ జరిపి చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉచిత ఆరోగ్య, కంటి పరీక్షలు రక్త పరీక్షల శిబిరం




**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి మరియు డబ్ల్యూ ఓ ఆర్ డి ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చిన్నారుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో చిన్నారులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు మరియు రక్త పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులు సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ డాక్టర్ వీరేశం మరియు టీబీ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ హాజరై చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే పిల్లల ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన వైద్య సలహాలు, చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఓ ఆర్ డి ఆర్గనైజేషన్ రాణి, రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ప్రెసిడెంట్ సబ్బాని కృష్ణ హరి, సెక్రటరీ సోమిశెట్టి సంతోష్ కుమార్, ట్రెజరర్ బైరయ్య , రోటేరియన్లు శంకర్ ,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

## శెట్పల్లి, సంగారెడ్డిలో ఐలమ్మ జయంతి వేడుకలు.

**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 26.** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో



పోరాటం చేసిన యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను లింగంపేట్ మండలం షట్పల్లి, సంగారెడ్డి గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వెట్టి చాకిరి విముక్తి కోసం ఐరమ్మ చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కిష్టయ్య సాయిబాబా సాయిలు, ప్రశాంత్ అశోక్ రమేష్ శివయ్య లింగయ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి ఐలమ్మపోరాటం

### మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని


**హుజురాబాద్ :** తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ



# తెలుగులో వస్తున్న 'డోరతీ'

ఇటీవల విడుదలై తమిళంలో మంచి ఆదరణ సొంతం చేసుకున్న క్రైమ్ డ్రామా 'డోరతి' తెలుగులో రానుంది. కీర్తి సురేష్, సనంత్, రిషికాంత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు పొందింది. కులం, హింస, పురుషాధిక్య భావజాలంతో సాగే ఈ గ్రామీణ కథాంశమిది. ఇద్దరు స్నేహితుల చుట్టూ నడిచే ఈ కథలో.. డోరతి అనే మహిళ ప్రవేశించి వారి జీవితాల్ని ఎలా ప్రభావితం చేసిందన్నదే సినిమా ఇతివృత్తం. ఇందులో కీర్తి సురేష్ స్క్రీన్‌స్పేస్ తక్కువే అయినప్పటికీ హింస నుంచి మనుషుల్ని పరివర్తన వైపు నడిపించే మహిళగా కథాగమనంలో కీలకంగా ఉంటుంది. రానాకు చెందిన స్పిరిట్ మీడియా సంస్థ తెలుగులో ఈ సినిమా హక్కుల్ని దక్కించుకుంది. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.

# ధనుష్ ద్విభాషా చిత్రం



కోలీవుడ్ స్టార్స్ ధనుష్, సూర్యలతో సార్, విశ్వనాథ్ అండ్ సన్స్ వంటి బ్లాక్‌బస్టర్స్‌ని అందించిన సితార ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ.. మళ్లీ ధనుష్ హీరోగా ఓ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే. ధనుష్ కెరీర్‌లో 56వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి విజయ్ బి.కుమార్ దర్శకత్వం వహించనున్నారు. కన్నప్ప, బ్లాస్ట్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రీతి ముకుందన్ కథానాయిక. సాయి అభ్యంకర్ సంగీతం సమకూరుస్తున్నారు. వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటన విడుదల చేశారు.

# గాంధీ జయంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు 'ప్రేమనే ఊరిలో'!




కన్నడ నాట సంచలన విజయం సాధించిన ప్రతిష్టాత్మక చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమైంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్ మరియు వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మనోజ్ కుమార్ అత్యంత ఆసక్తికరమైన కథ, కథనాలతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రం అక్కడ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా, థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. కన్నడ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భారతీయ సినీ రంగాన్ని షేక్ చేసిన 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ సినిమాకు బలమైన సంభాషణలు రాయడం విశేషం. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల రాసిన అద్భుతమైన పాటలకు సునద్ గౌతమ్ అందించిన స్వరాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే మార్కెట్లోకి విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, టీజర్ మరియు ట్రైలర్‌కు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభించింది. విజువల్స్ పరంగా సినిమాను అత్యంత సుందరంగా మలిచిన రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ వర్క్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. కర్ణాటకలో సాధించిన ఘనవిజయం తరహాలోనే తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రేమకథా చిత్రాన్ని ఆదరిస్తారని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఓటీటీ హిట్.. ఆత్మరక్షణ అవసరం

నేటి సమాజంలో జరుగుతున్న కొన్ని దురదృష్టకర సంఘటనలు ఆడపిల్లల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అమ్మాయిని బయటికి పంపించడమంటే.. ప్రమాదంలోకి నెట్టడమేనని భావించేలా చేస్తున్నాయి. దాంతో, చాలావరకు వారితో ఎవరో ఒకరిని తోడుగా పంపించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలను నేర్పించాల్సిన అవసరాలను కూడా నొక్కి చెబుతున్నాయి. ఇదే పాయింట్ ఆధారంగా మలయాళంలో తెరకెక్కిన చిత్రం 'తుడక్కమ్'. అంటే.. ఆరంభం! మలయాళ అగ్రనటుడు మోహన్‌లాల్ తనయ విస్మయ మోహన్‌లాల్ వెండితెరకు పరిచయమైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా 'జియో హాట్ స్టార్' వేదికగా తెలుగులో స్ట్రీమింగ్‌కు వచ్చింది. మీనూ (విస్మయ మోహన్‌లాల్) అనే అమ్మాయి చుట్టూ తిరిగే సర్వైవల్ థ్రిల్లర్ కథ ఇది. ఆమె తండ్రి రవి బాల చంద్రన్ (సాయికుమార్) విలేజ్ ఆఫీసర్‌గా పనిచేస్తుంటాడు. అతని రెండు కాళ్లూ చచ్చుబడి పోవడం వల్ల, వీల్‌చైర్‌లో కూర్చునే విధులు నిర్వహిస్తుంటాడు. తల్లిలేని బిడ్డ కావడంతో మీనూను చాలా గారాబంగా పెంచుతాడు. వీళ్ల ఇల్లు ఊరికి దూరంగా ఉంటుంది. అక్కడికి దగ్గర్లో జోసెఫ్ మాస్టర్ ఇల్లు తప్ప.. మరెవరూ ఉండరు. మీనూ ఓవైపు ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే, మరోవైపు అదే ఊళ్లో చిన్న పిల్లలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తూ ఉంటుంది. ధైర్య సాహసాలతోపాటు ఎదుటివారికి సాయం చేయడంలోనూ ఎప్పుడూ ముందుంటుంది. అలాంటి మీనూ.. ఒకరోజు ఎగ్జామ్ రాయడానికి స్నేహితురాలు ప్రియతో కలిసి సమీపంలోని పట్టణానికి వెళ్తుంది. కానీ, రాత్రయినా ఇంటికి తిరిగి రాదు. రవి ఫోన్ చేసి మాట్లాడితే.. ట్రాఫిక్‌లో ఇరుక్కున్నానని చెబుతుంది. ఫోన్‌లో మాట్లాడుతూనే.. ఎవరితోనో గొడవ పడుతుంది. ఆ మాటలు ఫోన్‌లోనే వింటాడు రవి. మళ్లీ కాల్ చేస్తే.. ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. దాంతో, కూతురు ఆపదలో పడిందని ఆందోళనకు గురవుతాడు. తోడుగా వెళ్లిన ప్రియ కూడా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో మరింత టెన్షన్ పడతాడు. అసలు మీనూ ఎవరితో గొడవ పడింది? ఈ క్రమంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నది? అందులోంచి ఎలా బయటపడ్డది? ఈమధ్యలో మాస్టర్ (మోహన్ లాల్) ఎవరు? అతనికి, మీనూకి మధ్య ఉన్న అనుబంధం ఏంటి? అసలు.. మీనూ మిస్సింగ్ వెనక ఉన్న కథ ఏంటి? అది తెలియాలంటే.. సినిమా చూడాల్సిందే!

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967